
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 355 | శుక్రవారం 28 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-





## మన రాజధాని నిర్మాణం చూసి

# దేశం గర్వపడేలా!

- రాజధాని కోసం రైతులే ముందుకొచ్చారు
- అమరావతిలో 15 బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు
- రైతుల నమ్మకమే రాజధాని నిర్మాణానికి పునాది: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హాజరైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్











## అమరావతి రెండోదశ భూ సమీకరణకు

# రంగం సిద్ధం

**మరో 16,666.57 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర**



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

అమరావతి పరిధిలో రెండో దశ భూసమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏడు గ్రామాల పరిధిలో మరో 16,666.57 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకుంఠపురం, పెదమద్దూరు, ఎంద్రాయి, కర్లపూడి, వడ్లమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల పరిధిలో సీఆర్డీఏ భూసమీకరణ చేపట్టనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు మంత్రి వర్గ సమావేశం జరిగింది. అజెండాలోని 26 అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మార్క్‌ఫెడ్ ద్వారా రూ. 5వేల కోట్ల రుణం తీసుకునేందుకు ఆమోదం ఎస్వీ వర్సిటీలో లైవ్‌స్టాక్ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు నూర్‌బాషా, దూదేకుల - మిగతా2లో

## దేశ సామాజిక రాజకీయ చరిత్ర గతిని మార్చినది మహాత్మ జ్యోతిరావు పూలే .

### కె.రామకృష్ణ (మాజీ ఎమ్మెల్యే) సిపిఐ జాతీయ కార్యదర్శి .

**అంకుశం ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 28**

మహాత్మ జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో అలీ కేఫ్ దగ్గర ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆనాడు దేశంలో సామాజిక పరిస్థితులలో కొనసాగుతున్న దోపిడి వర్గ ఆధిపత్యానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల ప్రజలకు సమానత్వ సాధన కోసం పోరాటం చేశాడు.అంటరానితనం ,సామాజిక వివక్ష భూస్వాముల ఆగడాలను, నిరసిస్తూ అవిశ్రాంతంగా ఉద్యమం చేశాడు. వేల సంవత్సరాలుగా విద్యకు దూరంగా ఉన్న వర్గాల ప్రయోజనాల కోసం అందరికీ విద్య అందించాలని ఉద్దేశంతో మహాత్మ జ్యోతిరావు పూలే బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన హంటర్ కమిషన్ కి నివేదిక ఇచ్చాడు. ఈ ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి స్టాలిన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి తదితరులు పాల్గొన్నారు.




## అంచనాలను మించిన వృద్ధిరేటు

- 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో సాధించిన భారతదేశ వృద్ధి రేటు

## చేనేత ఉత్పత్తులు ఒకేచోట విక్రయించేలా సముదాయాల ఏర్పాటు

**అరకు కాఫీ ఉత్పత్తులు కూడా లభ్యం**

**దేశంలో తొలి విడతగా 5 ప్రధాన నగరాల్లో...**

**ఏపీలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఏర్పాటు**

**వచ్చే నెల 20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్**

**8 నుంచి లేపాక్షి వారోత్సవాలు : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఒకే చోట ఆప్కో, లేపాక్షి, జీసీసీ ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఆప్కో, లేపాక్షి, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తుల వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇటువంటి వాణిజ్య సముదాయాలను తొలి విడతగా దేశంలోని అయిదు ప్రధాన నగరాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు. దీనిలో భాగంగా ఏపీలో మూడు చోట్ల నెలకొల్పనున్నట్లు - మిగతా2లో



## ఏపీ ఉద్యోగుల ఈహెచ్ఎస్

# కష్టాలకు చెక్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పథకం అమలులో ఉన్న దీర్ఘకాలిక లోపా లను సరిదిద్దేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి - మిగతా3లో




# శంషాబాద్ విమానశ్రయం మించి...
# బెజవాడ విమానశ్రయం




**విజయవాడ :** విజయవాడ విమానాశ్రయంలో నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు తుదిదశకు చేరాయి. గ్లాస్, స్టీల్ స్ట్రక్చర్‌తో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం 80 శాతం పూర్తయింది, మిగిలిన 20 శాతం పనులు మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అంతర్గత పనులు, ముఖ్యంగా ఇంటీరియర్ పనులు, ఈ నాలుగు నెలల కాలంలో పూర్తి కావాల్సి ఉన్నాయి. టెర్మినల్ అభివృద్ధి చెందుతున్న సమయంలో, 40 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, ఏబీసీ కాంప్లెక్సులు అందుబాటులోకి వచ్చాయి. అలాగే, కొత్త ఆప్రాన్ పనులు కూడా పూర్తి అయ్యాయి, ఇవి భారీ విమానాలను పార్కింగ్ చేయడానికి అనుకూలంగా తయారయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ పనులు 95 శాతం పూర్తయ్యాయి, ఇక్కడకు చేరుకోవడానికి శంషాబాద్ తరహా మినీ ఫ్లైఓవర్ కూడా ఏర్పాటు చేయబడింది, ఇదిది కూడా దాదాపు 90 శాతం పూర్తయింది. విజయవాడ విమానాశ్రయ కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌లో దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ప్రత్యేక చాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, అధికార కార్యాలయాలు, గెస్ట్ హౌస్, అరైవల్స్, డిపార్చర్స్, కస్టమ్స్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, కమర్షియల్ బ్లాకులు వంటి అనేక సదుపాయాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా, సెంట్రలైజ్డ్ ఏసీ, పర్యావరణహిత విద్యుత్ వ్యవస్థలు, కన్వేయర్ బెల్ట్ వంటి ఆధునిక సదుపాయాలు టెర్మినల్‌లో ఏర్పాటు కానున్నాయి. వెయిటింగ్ ఏరియాలు, మూడు ఏరో బ్రిడ్జిల నిర్మాణం 90 శాతం పూర్తయ్యాయి, కాంక్రీట్ స్ట్రక్చర్ కూడా పూర్తి అయింది. వాటి మీదుగా ప్రయాణికులు విమానంలో నేరుగా ప్రవేశించవచ్చు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పనులన్ని శరవేగంగా కొనసాగుతున్నాయి, మరిన్ని డిజైన్ పనులు ఈ నెల మూడో వారంలో చేపట్టనున్నారు అధికారులు. గార్డెనింగ్, అంతర్గత రోడ్లు, కార్ పార్కింగ్ ప్రాంతం కూడా సిద్ధమయ్యాయి, వీటిని సోలార్ ఎనర్జీతో సన్నద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందిచారు అధికారులు. ఇక మొత్తానికి ఈ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే ఈ గన్నవరం ఎయిర్‌పోర్టు దక్షిణ భారతదేశంలో ఉన్న మరో ప్రధాన విమానాశ్రయాలో ఒకటా అవతరించనుంది

# పల్లెల్లో పండుగ 2.0




**నెల్లూరు :** పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు

# క్లిష్టంగా మారుతున్న కృష్ణా జలాలు



**కర్నూలు :** రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనే కాదు, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంతో కూడా కృష్ణా జలాల అంశం మరింత క్లిష్టంగా మారుతోంది. ఈ సమస్యపై ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దగా వ్యాఖ్యలు చేయకుండా నిశ్శబ్దంగా వ్యవహరించారు. అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తూ, సముద్రంలో వృథాగా కలుస్తున్న నీటిని అన్ని రాష్ట్రాలు కలిసి ఉపయోగించుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణ , కర్ణాటక మాత్రం తమ తమ వాదనలను గట్టిగా ముందుకు పెడుతున్నాయి. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదీ జలాల కేటాయింపును తిరిగి పరిశీలించాలని కేంద్రాన్ని కోరుతోంది. మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు మాత్రమే జలాల పంపిణీ జరిగిందని, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కొత్త కేటాయింపు జరగలేదని చెబుతోంది. విభజన తర్వాత తమ సాగు భూములు పెరిగిన నేపథ్యంలో, వాటాకు సరిపోయే నీరు ఇప్పటికీ అందడం లేదని తెలంగాణ వాదిస్తోంది. ఈ వివాదం తీవ్రం అవుతున్న తరుణంలో ఏపీ ప్రభుత్వ వాదన మాత్రం పెద్దగా బయటకు రావడం లేదు. జలవనరుల శాఖ కేంద్రానికి తమ అభిప్రాయాన్ని తెలియజేశామని చెబుతోంది. ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం ఈ మొత్తం వివాదంపై సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పరిణామాల మధ్య వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తూ, కృష్ణా జలాల పునః సమీక్ష వల్ల ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అంతలోనే ఈ వ్యవహారం త్వరలోనే సుప్రీంకోర్టు విచారణకు రానుండటంతో ఏపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు, నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కృష్ణా జలాల పునః సమీక్షకు ఏపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్రస్తుత వినియోగం జరుగుతోందని సుప్రీంకోర్టుకు స్పష్టంగా వివరించాలని సూచించారు. అలాగే, సముద్రంలో కలుస్తున్న అధిక నీటిని వృథా చేయకుండా వినియోగించుకునే అవకాశాన్ని కూడా కోర్టు ముందు బలంగా ప్రస్తావించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టి వాదనలు వినిపించే బాధ్యత జలవనరుల శాఖదేనని, ఈ విషయంలో ఎలాంటి వెనుకడుగు వేయరాదని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తానికి, కృష్ణా జలాల వివాదం మళ్లీ ముందుకు వచ్చి రాజకీయ వేడి పెంచిన సమయంలో, ఏపీ ప్రభుత్వం కూడా కోర్టులో బలంగా నిలబడే సిద్ధతను చూపుతోంది. అయితే ఈ విషయంలో కోర్టు తీర్పు ఎలా ఉంటుంది అనే విషయంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## మన రాజధాని నిర్మాణం చూసి దేశం గర్వపడేలా!

-మొదటిపేజీ తరువాయి

మారాయి. సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వృద్ధి జరిగేందుకు సీతారామన్ ఎంతో కృషి చేశారు. అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో ప్రభుత్వం పడిపోయింది. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బయటకు తీసుకొచ్చిన ఘనత కేంద్రానిదే. రాష్ట్ర ఆర్థికస్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అందుకు అనుగుణంగా వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. అమరావతిని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భారతదేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఏపీ కీలకపాత్ర పోషిస్తుంది. ఏడు జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానమవుతాయి" అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతగానో సహకరిస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం జవాబుదారీతనంతో పని చేస్తోందన్నారు. బ్యాంకులన్నీ ఒకేచోట ఉండటం వల్ల వ్యాపార లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున జరుగుతాయన్నారు. రైతుల నమ్మకమే రాజధాని నిర్మాణానికి పునాది. ఇవాళ పునాదులు పడింది భవనాలకే కాదు. ఏపీ భవిష్యత్‌కు పడిన పునాదులు అని పవన్ అన్నారు.

## అమరావతి రెండోదశ భూ సమీకరణకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ల ఏర్పాటు
పట్టణ స్థానిక సంస్థల్లో రెగ్యులేషన్, కంట్రోల్ ఆఫ్ డిస్‌ప్లే డివైజెస్ ఏర్పాటు
పట్టణాభివృద్ధి శాఖలో పలు చట్టసవరణలు
నాబార్డ్ నుంచి ఇంధన శాఖకు రుణం
ఎమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రామ్ అమలుకు ఎస్‌పీవీ ఏర్పాటు
ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీలో ఒప్పంద పద్ధతి ద్వారా 16 పోస్టుల భర్తీ
పోలవరం ప్రాజెక్టు పరిధిలో రూ.542.85 కోట్ల పనులు
వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం

## చేనేత ఉత్పత్తులు ఒకేచోట విక్రయించేలా సముదాయాల ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో వచ్చే నెల 20 నుంచి చేనేత, హస్త కళల ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నామన్నారు. దేశ వ్యాప్త లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా ఏపీలో వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి 14వ తేదీ వరకూ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఓ హోటల్ లో ఏపీ చేనేత, హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చేనేతలకు, హస్త కళాకారులకు, గిరిజనులకు ఆర్థిక భరోసాతో కూడిన జీవనం అందించడమే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళలు, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తులు ఒకే వాణిజ్య సముదాయంలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళారూపాలు, అరకు కాఫీతో పాటు జీసీసీ ఉత్పత్తులు ఒకేచోట లభ్యమయ్యేలా వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. తొలి విడతగా దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఇటువంటి వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుంటున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

**20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్**

రాబోయే ముక్కోటి ఏకాదశిని పురష్కరించుకుని తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, రాజమండ్రిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎగ్జిబిషన్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది ప్రజలు తిరుపతికి తరలొస్తారన్నారు. ఈ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే నెల 20 నుంచి జనవరి పదో తేదీ వరకూ 22 రోజుల పాటు చేనేత, హస్త కళల ఎగ్జిషన్ నిర్వహించనున్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేపట్టాలని చేనేత, లేపాక్షి అధికారులను మంత్రి సవిత ఆదేశించారు.

**వచ్చే నెల 8 నుంచి లేపాక్షి వారోత్సవాలు**

వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి దేశ వ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో లేపాక్షి ఉత్సవాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. కడపలో జరిగే లేపాక్షి ఉత్సవాల్లో వచ్చే నెల 11వ తేదీన తాను పాల్గొనబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించే లేపాక్షి వారోత్సవాలు ఘనంగా జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చేనేత, లేపాక్షి అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ఉద్యోగుల ఈహెచ్ఎస్ కష్టాలకు చెక్..

-మొదటిపేజీ తరువాయి

కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 8 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వంలోని ఈ కమిటీలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యయ విభాగం కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈవోతో పాటు ఇద్దరు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు చోటు కల్పించారు. గత నెలలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈహెచ్ఎస్ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు తాజాగా కమిటీ ఏర్పాటైంది. ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడంపై ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్, ఏపీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి డీవీ రమణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిటీ నిర్దేశిత గడువులోగా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్య బిల్లుల ఆమోదంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, జిల్లాల్లో మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ. 50 వేల నుంచి లక్షకు పెంచాలని వారు కోరారు. అలాగే, వైద్యసేవల పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పైగా పెంచాలని, పదవీ విరమణ చేసిన సీపీఎస్ ఉద్యోగులకు కూడా ఆరోగ్య కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు. 2013లో ప్రారంభమైన ఈహెచ్ఎస్ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 24 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. అయితే, ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పాత ప్యాకేజీ ధరల కారణంగా నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలు అందించడానికి విముఖత చూపుతున్నాయని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ సమస్యలన్నింటికీ కమిటీ నివేదికతో పరిష్కారం లభిస్తుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు.

## రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉంది

అమరావతి: పోలవరం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత.. వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజధాని రైతులు సంతృప్తికరంగా ఉన్నారని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేసేందుకు కేంద్రం సహకరిస్తోందని చెప్పారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సూచించారు. 2027 మే నాటికి పోలవరం పూర్తి చేయాలనేది లక్ష్యమని, గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, పాడేరు వైద్య కళాశాలలు త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే...

- జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్
- నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్





**అంకుశం న్యూస్ అనంతపురము, నవంబర్28:** మహాత్మా జ్యోతిబాపూలే మహిళల విద్య కోసం ఎనలేని కృషి చేసారనీ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే ఆదర్శనీయులు అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా అనంతపురము నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే గారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ సంబంధిత బిసి సంక్షేమ శాఖ, తదితర అధికారులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే గారు మహారాష్ట్రలో జన్మించి భారత దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. స్త్రీలకు విద్య అవసరాన్ని గుర్తించి ఆ దిశగా ఎనలేని సేవ చేసిన మహా మనిషి జ్యోతిబాపూలే అని తెలిపారు. ఆనాటి సామాజిక పరిస్థితులు నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అన్నారు. మన జిల్లాలో ఇప్పటికీ కొన్ని చోట్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయని, జ్యోతిబా పూలే ఇచ్చిన ఆశయాలను, ఆదర్శాలను ప్రజలందరూ అర్థం చేసుకొని, జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా, మహిళా విద్యపై దృష్టి సారించి అందరినీ విద్యావంతులను చేయాలని వారు కోరారు. భారతదేశ చరిత్రలో సామాజిక సంస్కరణలకు జ్యోతిబాపూలే ఆద్యుడని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలు కూడా ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందాలని అందరి సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, బి.సి. సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, వసతి గృహాల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

- పూలే చిత్ర పటానికి నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్
- ఎంపీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం



**అంకుశం ప్రతినిధి విజయవాడ నవంబర్ 28:** సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు మహాత్మా జ్యోతిరావు పూలే కొత్తదారి చూపారు. భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమానికి బీజం మొదటి మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలు సమర్పించి ఎంపీ కేశినేని శివనాథ్ ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కారణంగానే బడుగు బలహీన వర్గాలకు ఒక గుర్తింపు వచ్చిందన్న సత్యాన్ని ఎవరు కాదనలేరన్నారు. భావ సారూప్యత కలవారందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి సమాజానికి ఒక కొత్త మార్గాన్ని చూపారని తెలిపారు.. చిన్న వయస్సులో వితంతువులైన వారికి స్వయంగా వివాహాలు జరిపించారన్నారు. భారత దేశంలో మొదటిసారిగా మహాత్ముడు అని పిలిపించుకున్న గొప్ప సామాజిక తత్వవేత్త అంటూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మానవతావాది పూలే అన్నారు., పులే స్ఫూర్తితో బీసీల అభ్యున్నతికి ఆది నుంచీ తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న),టిడిపి మహిళ నాయకులు పాల్గొన్నారు.

## శుద్ధమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం నవంబర్ 28:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అన్నిగ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికి స్వచ్ఛమైన, శుద్ధి చేయబడిన తాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకు ప్రతి గ్రామంలోనూ ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. నేడు అనంతపురం జిల్లా కుందుర్పి మండలం మాలయనూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి గ్రామస్థులు, టీడీపీ నాయకులు తప్పెట్లు, డ్రమ్స్ లతో ఘన స్వాగతం పలికగా గ్రామంలోని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ వారి ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల వ్యయకంతో నిర్మించిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు..

## నాసా ప్రాజెక్ట్ చేస్తున్న విద్యార్థులను అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్

- నాసా ప్రాజెక్ట్ కిట్స్ విద్యార్థులకు అందజేత



**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 28** :నాసా ప్రాజెక్ట్ చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన 25 మంది విద్యార్థులు శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ ను పశ్చిమ నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ ప్రాజెక్ట్ చేస్తున్న విద్యార్థులకు స్కూల్ అందించే నాసా ప్రాజెక్ట్ కిట్స్ ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు. వారితో మాట్లాడి ఎలాంటి ప్రాజెక్టులు చేయబోతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ లో ఎంపికై అమెరికా లో ఏప్రిల్ లో జరిగే నాసా ఐ.ఎస్.డి.సి కాన్ఫరెన్స్ కి హాజరు కావాలని ఆశీస్సులు అందించారు. విద్యార్థులను టెక్నాలజీ రంగంపై ఆసక్తి కలిగించే ప్రోత్సహిస్తున్నందుకు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ ను, నాసా ప్రాజెక్ట్ ఇన్చార్జ్ ప్రణీతలను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సురేష్, డీన్ రంగరావు, ఎ.జి.ఎమ్ మురళీకృష్ణ, ఆర్.ఐ వినోద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 66.95 కోట్లు విలువైన అన్‌క్లెయిమ్డ్ బ్యాంకు డిపాజిట్లపై భారీ అవగాహన కార్యక్రమం ప్రారంభం

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్




**అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబరు 28:** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చేపట్టిన 'మీ డబ్బు - మీ హక్కు' కార్యక్రమం ద్వారా గత పదేళ్లుగా లావాదేవీలు లేని బ్యాంకు ఖాతాల నుంచి ప్రజలు తమ డబ్బును తిరిగి పొందేలా విస్తృత అవగాహన కల్పించేందుకు ఉద్యమాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పోస్టర్లు ఆవిష్కరించడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 2,88,083 లావాదేవీలు నిలిచిపోయిన ఖాతాలు ఉన్నాయని, వాటిలో ?66.95 కోట్లు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ నిధులు సంబంధిత బ్యాంకుల హెడ్ ఆఫీసుల నుంచి ఆర్‌బీఐకి బదిలీ అయినట్లు పేర్కొన్నారు.

**డబ్బును తిరిగి పొందే విధానం**

అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉన్న వారు ఆధార్, పాన్, పాస్‌పోర్ట్ ఫోటోతో సమీప బ్యాంకు శాఖను సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేయాలి. బ్యాంకు ఖాతాలు పునరుద్ధరించబడిన తర్వాత, ఆర్‌బీఐతో పరస్పర ధృవీకరణ ప్రక్రియ అనంతరం సంబంధిత వ్యక్తుల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుంది.

**ఖాతాదారుడు మరణించిన సందర్భంలో:**

వారసులు డెత్ సర్టిఫికేట్, కుటుంబ సభ్యుల అంగీకార పత్రంతో పాటు బ్యాంకు కోరిన అవసరమైన ఇతర ఆధారాలను సమర్పిస్తే, అన్‌క్లెయిమ్డ్ నగదును పొందవచ్చు. కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎల్డీఎం రమణకుమార్, సిపిఓ విజయకుమార్ పాల్గొన్నారు.


## జ్యోతిరావ్ పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తోట,చైర్ పర్సన్ పతివాడ,రెడ్డి రాధాకృష్ణ

- బడుగు పేద వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** బడుగు బలహీన పేద వర్గాల ఆశాజ్యోతి దివంగత జ్యోతిరావ్ పూలే అని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్ మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. మండపేట పట్టణ వైసిపి కన్వీనర్ పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరయ్యారు. ఆయన పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే అప్పటి సామాజిక పరిస్థితులను ఎదిరించి స్త్రీలకు విద్యావకాశాలు కల్పించాలని ఉద్యమించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణం కోసం పూలే చేసిన కృషి ఇప్పటికీ అన్ని వర్గాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి బీసీ సెల్ కన్వీనర్ యాంద్ర బుజ్జి, మున్సిపల్ కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, బీసీ నాయకులు మల్లవలస గణపతి, వీరమల్లు సందీప్, టేకుమూడి శ్రీను, విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్, పంపన శ్రీను, పిఠాపురం సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ ముమ్మిడివరపు బాపిరాజు, మట్టపర్తి గోవిందు, షేక్ ఆలీఖాన్ బాబా, మరిశెట్టి సత్యనారాయణ, తీగిరెడ్డి మహేష్, పోలమాల సత్తిబాబు, తణుకు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలి బోయిన వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి నవంబర్ 28 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లె గ్రామ వాస్తవ్యులు చెనికల వెంకటేశ్వరరావు శ్రీమతి లక్ష్మీ దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి శ్రావణి, ఎన్టీఆర్ జిల్లా సీతారాంపురం గ్రామ వాస్తవ్యులు బాలి బోయిన మాలకొండ రాయుడు శ్రీమతి తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ ల వివాహ వేడుకలు విజయవాడలోని ఆలపాటి రామారావు, అనుమోలు లక్ష్మారావు ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో బొడ్డు వెంకటేశ్వరరావు, బొడ్డు పెద్ద దానమయ్య, చిన్నదానమయ్య, మానం రంజిత్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, చెనికల మాలకొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నరసింహారావు, బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, నాగం నాగేశ్వరరావు, చెనికల మాల కొండయ్య (కరణం) మానం వెంగయ్య, బ్రదర్స్ గద్దగూటి వేమయ్య అండ్ బ్రదర్స్ , చెనికల నాగేశ్వరరావు అండ్ బ్రదర్స్, డబ్బు కొట్టు కృష్ణ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు,గుమ్మల్ల బ్రదర్స్ బాలి బోయిన వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందచేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** కోరుకొండ మండలం బుచెంపేట గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో ఇళ్ళు పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం జరిగిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని హుటాహుటీన అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఆ ఇంట్లో నివాసం ఉంటున్న చింద్రు సత్యనారాయణ కుటుంబాన్ని, వీరి కుమారుడు చింద్రు శ్రీనివాస్ కుటుంబాన్ని, చింద్రు చంద్రరావు గారి కుటుంబాన్ని, చింద్రు సూర్యనారాయణ కుటుంబాన్ని , అడబాల జయమ్మ గారి కుటుంబాన్ని పలకరించి అధైర్య పడొద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. జనసేన పార్టీ తరపున లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించిన శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు. తక్షణ సహాయం కింద వారికి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. వీరి వెంట కోరుకొండ ఎమ్మార్వో , ఎంపిడివో , జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిక్కవోలుశ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని ఉదయం అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ వేదపండితులు దంపతులకు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, తమ్మిరెడ్డి నాగ శ్రీనివాసరెడ్డి, గువ్వల సత్తిరెడ్డి, జంగా గంగాధర్ రెడ్డి, బుద్దల కన్నారావు, దాళ్ళ జీవన్ కుమార్, కలిశెట్టి పాల్గుణ, కప్పల శ్రీనివాస్, చింతపల్లి వీరబాబు, తొండాపు రామారెడ్డి, తొండాపు ఫణీంద్ర, పల్లి ప్రసాద్, కడగల శ్రీను, పల్లి రాజశేఖర్, చాకల నాని, నరాలశెట్టి నాని, దర్రె అప్పారావు, సుంకర సత్తిబాబు, గుడాల బాలకృష్ణ, కారి చక్రరావు, తాళ్ళ నిరంజన్, పొన్నాడ సుబ్రహ్మణ్యం, బొడ్డు హర్ష, చిడం ప్రకాష్, సతీష్ తదితరలు పాల్గొన్నారు.

## పేదల కోసం చిత్తశుద్ధితో మీ బాధ్యతలు నిర్వర్తించండి.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి..





**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి: నవంబర్28:** నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ సమస్యలపై ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో తమ బాధ్యతలు నిర్వర్తించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు . ఒక గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలు మళ్ళీ అవే అర్జీలు రిపీట్ కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు పేద ప్రజలపై కక్షగట్టారు

- భావితరాల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ :
- శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్..





**అంకుశం ప్రతినిధి పెనుకొండ నవంబర్ 28:** సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజలపై కక్ష కట్టారని పేదలకు వైద్యం అందకూడదు అన్నదే లక్ష్యమని అందుకే మెడికల్ కాలేజీ లను తన మనుషులకి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారని ఇది దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ ఆరోపించారు. కోటి సంతకాలు పేదల బతుకు తలరాతలు, భావితరాలకు వైద్య విద్య భారమై దూరం కాకూడదనే సదుద్దేశ్యంతో కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ తెలిపారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ లో పోప్పనపల్లి తాండ,కాటేపల్లి, రాగి మేకలపల్లి, సామలపల్లి, గ్రామాల ప్రజలతో కలిసి,మండల వైసీపీ నాయకుల అధ్యర్వంలో ఉషశ్రీచరణ్ గారు, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించడంతో పాటు, పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు జగన్ పాలనలో రూ.8 వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి రూ.3 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. వైసీపీ హయాంలోనే ఏడు మెడికల్ కళాశాలల పూర్తి చేసి ఐదింట్లో తరగతులు ప్రారంభించారని, మిగిలిన కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయన్నారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 మెడికల్ కళాశాలలను తన వాళ్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని చెప్పారు. పీపీపీ అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ కాదని,ప్రజాధనాన్ని పీల్చిపిప్పి చేసి పిండుకోవడమే అనేది చంద్రబాబు విధానమని తెలిపారు.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు. ప్రభుత్వ మెడలు వంచేందుకు వామపక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామని తెలిపారు..

# యువతీ యువకులు రక్తదానం అవసరాన్ని గుర్తించాలి-తోగరుమూర్తి







**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** యువతీ యువకులు సమాజ హిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈరోజు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆర్టోస్ ఫ్యాక్టరీ అధినేత అడ్డూరి జగన్నాథవర్మ పుట్టినరోజు సందర్భంగా తొగరుమూర్తి ఆధ్వర్యంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి సౌజన్యంతో ఆర్టోస్ ఫ్యాక్టరీ కార్మికులతో రక్తదానం శిబిరంఏర్పాటు చేశారు.రక్తదాన శిబిరంలో 19 మంది రక్తదానం చేయగా 50 మంది అత్యవసర సమయంలో హాస్పిటల్ కి వచ్చి రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.రక్తదానం అనంతరం రక్తదాతలకు అభినందన సభ ఏర్పాటు చేసి సర్టిఫికెట్లను,బ్లడ్ డోనర్ అవార్డులను అందజేశారు. సమావేశంలో తొగరు మూర్తి మాట్లాడుతూ.... రామచంద్రపురం పట్టణ ఏరియా హాస్పిటల్ కు గ్రామీణ ప్రాంతాల నుంచి వ్యవసాయ కూలలు,మహిళలు, పేదవారు గర్భిణీలు డెలివరీ కొరకు, పేషెంట్లు ఆపరేషన్ల నిమిత్తం ఎక్కువగా జాయిన్ అవుతారు.వారిలో ఎవరికైనా రక్తం కావలసి వచ్చినప్పుడు అవగాహన లేక చాలామంది వెనుకంజ వేయడం వల్ల పేషంట్ ప్రాణాపాయ స్థితికి వెళుతుంటారు.ఇటువంటి సమయంలో హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో బ్లడ్ కొరత లేకుండా చూడవలసిన బాధ్యత రామచంద్రపురం నియోజకవర్గ యుతీ,యువకులపై ఎంతైనా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టోస్ ఫ్యాక్టరీ కార్మికులు పట్టణ బ్లడ్ బ్యాంక్ కు రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని అభినందించారు. భారతదేశంలో ప్రతిరోజు ఆపద సమయంలో రక్తం దొరకక 12,000 మంది చనిపోతున్నారని 135 కోట్లు జనాభా ఉన్న ఈ దేశంలో ఇంతలా చనిపోవడానికి కారణం బ్లడ్ డొనేట్ చేయడానికి అవగాహన లేక ముందుకు రాకపోవడమే కారణం.18 నుండి 60 సంవత్సరముల వయసుగల ఆరోగ్యవంతమైన ప్రతీ ఒక్కరు రక్తదానం చేయవచ్చునని తొగరు మూర్తి తెలిపారు. రక్తదాన శిబిరానికి సహకరించిన ఫ్యాక్టరీ ఎండి శ్రీ అడ్డూరి సంతోష్ వర్మ ,జనరల్ మేనేజర్ మోహన్ రాజు కి ధన్యవాదాలు తెలియజేశారు. బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ చింతపల్లి వాసు మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులో రక్త నిధి నిలువలు తక్కువగా ఉన్న సమయంలో బ్లడ్ డోనర్స్ క్లబ్ వారు రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి విజయవంతం చేయడం అభినందనీయమని ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో హెచ్ డి ఎఫ్ సి మేనేజర్ జి శ్రీనివాస్,ఏరియా హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్, వులిశెట్టి బాబి,గుని శెట్టి రోహిణి, మణికంఠ, గుండుగోగుల వెంకటేశ్వరావు, ఆర్టోస్ రమేష్,చక్రధర్,వాసు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు - జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

- జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి
- బీసీలకను బ్యాక్‌బోన్ క్లాస్ గా గుర్తించిన ఘనత వైయస్ జగన్ దే
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కేబినెట్‌లో 17 మంత్రిత్వ పదవులు
- బీసీ కార్పొరేషన్ ఏర్పాటు - ప్రతి కులానికి ప్రాతినిధ్యం కల్పించిన ఘనత వైయస్ జగన్ దే



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి, స్త్రీ విద్యకు మార్గం చూపి, అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే, ఆయన వర్ధంతి సందర్భంగా అనపర్తి వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించిన అనంతరం మాట్లాడిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి - "పూలే ఒక భారతీయ సంఘ సంస్కర్త, ఆలోచనా పరుడు. స్త్రీ విద్య ప్రాముఖ్యతను గుర్తించి తన సతీమణి సావిత్రి బాయిని చదివించి దేశపు మొదటి మహిళా టీచర్‌గా నిలబెట్టడం పూలే దార్శనికతకు నిదర్శనం." అంటూ కొనియాడారు. అలా పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు వైయస్ జగన్ అని పేర్కొంటూ - బీసీలను బ్యాక్‌బోన్ క్లాస్‌గా గుర్తించిన ఘనత వైయస్ జగన్ గారికి చెందుతుంది. గత ఐదేళ్ల పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కేబినెట్‌లో 17 మంత్రిత్వ పదవులు కల్పించడం, బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతీ కులానికి ప్రాతినిధ్యం ఇవ్వడం - సామాజిక న్యాయానికి ప్రతీక." అని చెప్పారు. అనపర్తి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి భీమేశ్వర స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ & జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర పోలింగ్ బూత్ విభాగం కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, జిల్లా వాణిజ్యభాగం అధ్యక్షులు వల్లభశెట్టి రామ్ సతీష్, ఎంపీటీసీ కర్రి చిన్న వెంకటరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వాసంశెట్టి కోటేశ్వరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిట్టూరి పుండరీ వాసు, మండల బీసీ సెల్ విభాగం సభ్యులు ఎం రాజు, జిల్లా బీసీ సెల్ కమిటీ సభ్యులు మాదాబత్తుల శంకర్ బాబు, పంచాయతీ పాలక మండల సభ్యులు రామకృష్ణారెడ్డి (యాసిడ్ రాము), కొటంశెట్టి వెంకట్రావు బీసీ నాయకులు గుడాల మాచర్రావు, అనుసూరి నాగమల్లేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, ర్యాలీ కృష్ణ, బొడ్డు వెంకట శ్రీను, ఒంటగుళ్ళ కన్నారావు తదితర బీసీ సెల్ వైయస్ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి..

- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి...



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 28:** గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నారాయణమూర్తి, సంస్థ అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ వారు కొత్తపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్లో 50 మంది గర్భిణీ స్త్రీలకు పళ్ళను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతగా దాసరి వెంకటేశులు (చిట్టి) వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాత మాట్లాడుతూ గర్భిణీలు ప్రశాంతంగా మనసును కలిగి ఉండాలని పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు. అప్పుడే సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని, గర్భిణీలకు బాలింతలకు ప్రభుత్వము ఇచ్చే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ్, సభ్యులు చిన్నప్ప, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 28 :** ఎన్.హెచ్ 544డికి సంబంధించిన భూ సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్.హెచ్ 544డికి సంబంధించిన భూ సమస్యలపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డికి సంబంధించి తాడిపత్రి అర్బన్, బుగ్గ, బొడిగానిదొడ్డి, ముచ్చుకోట, కొండాపురం, ఎర్రగుంటపల్లి, తదితర గ్రామాల పరిధిలో పెండింగ్ ఉన్న భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కేశవనాయుడు, నేషనల్ హైవే పిడి తరుణ్ కుమార్, మేనేజర్ మురళీకృష్ణ, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## అరసవల్లి ఆదిత్యుని దర్శించుకున్న రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** శ్రీకాకుళంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారిని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శుక్రవారం దర్శించుకున్నారు. అంచనాల కమిటీ సభ్యులు, శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు చైర్మన్ వేగుళ్ళ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేగుళ్ళను దుశ్శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఆలయంలో అర్చక బృందం వారికి ఆశీర్వాదం అందించి, స్వామివారి తీర్ధ ప్రసాదాలను, చిత్రపటాన్ని బహుకరించారు.

## పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీతంగెళ్ల ఉదయ్



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో దశాబ్దాలుగా ప్రజలు కోరుకుంటున్న ముఖ్య రహదారి అభివృద్ధి పనులు నేడు పి. దొంతమూరు ప్రాంతంలో ప్రారంభమయ్యాయి. వెల్దుర్తి-ధర్మవరం ఆర్.అండ్.బి రహదారి నుండి పి.రాయవరం గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపనను కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) నిర్వహించారు. ఈ రహదారి నాబార్డ్ నిధులతో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించబడనుంది. కొత్త బీటీ రోడ్డు పూర్తయ్యితే పి. దొంతమూరు, పి. రాయవరం, వెల్దుర్తి, ధర్మవరం గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు పూర్తిగా మెరుగుపడనున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలోని రైతులు, విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు ఎన్నో ఏళ్లుగా రోడ్డు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆసక్తి వల్ల ఈ రహదారి నేడు వాస్తవ రూపం దాల్చుతోంది. ఈ రహదారి పూర్తయితే గ్రామాల మధ్య అనుసంధానం పెరిగి, వ్యవసాయం-వ్యాపారం-విద్యా కార్యకలాపాలన్నీ వేగవంతం అవుతాయి" అని పేర్కొన్నారు. ప్రాంత ప్రజలు తమ సంవత్సరాల కల నెరవేర్చినందుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి గట్కా క్రీడ పోటీలకు ఎంపికైన పందలపాక విద్యార్థులనిలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 28:** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుగురు విద్యార్థులు అండర్ 17,19 గట్కా క్రీడ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి తెలిపారు అండర్ 17 విభాగంలో ఇమ్మంది సత్య హరిణి, కొమ్ము జాహ్నవి, నూలు అపర్ణ, భవ్య శ్రీ అండర్ 19 గొలుగూరి శ్రావ్య రెడ్డి, దేవాది అలేఖ్య ఇటీవల కాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రీడా ఎంపికలలో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు యువ రాజారెడ్డి తెలిపారు. ఈనెల 29 నుండి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వస్తున్నట్లు యువ రాజారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను తర్ఫీదునిచ్చిన యువరాజారెడ్డిని భీమేశ్వర్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చర్ల శ్రీనివాసరెడ్డి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు పి ఎం సి చైర్మన్ పంపన వీర సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు

## ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్, మరియూ రాప్తాడు ఎమ్మెల్యే శ్రీ మతి పరిటాల సునీత గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మవరం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ న్యాయవాది ఎంపీ సుబ్బారావు... బృందం



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 28:** ఈ రోజు వెంకటాపురం గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే శ్రీ మతి పరిటాల సునీత మరియు ధర్మవరం టిడిపి పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు..ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు A.G.P (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా శ్రీ ఎంపీ సుబ్బారావు గారు నియమితులయ్యారు తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ధర్మవరం టిడిపి పార్టీ ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు గత 26 సంవత్సరాలు నుంచి ధర్మవరం కోర్టు నందు న్యాయవాదిగా సివిల్ మరియు క్రిమినల్ కేసుల నందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ సాబ్, ప్రసాద్, బాబు, మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది

## టీటీడీకి రూ.కోటి విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 28:** తెనాలికి చెందిన శ్రీ రామకృష్ణ కిలారి అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.